# ఖాదీ విప్లవం.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం

## చంద్రుడిపైకి రెండు ప్రైవేటు వ్యోమనౌకలు



- చంద్రుడి ఉపరితలాన్ని అధ్యయనం చేసేందుకు భాగంగా అమెరికాలోని ఫ్లోరిడాలో ఉన్న కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి స్పేస్ ఎక్స్ సంస్థకు చెందిన ఫాల్కన్-9 రాకెట్ ద్వారా అమెరికాకు చెందిన ఫైర్ ఫ్లై ఏరోస్పేస్ బ్లూ ఘోస్ట్-1 ల్యాండర్‌ను, జపాన్‌కు చెందిన 'ఐస్పేస్' కంపెనీ హకుటో-ఆర్2 ల్యాండర్ ను ప్రయోగించింది.

**బ్లూ ఘోస్ట్-1 ల్యాండర్**

- బ్లూ ఘోస్ట్-1 వ్యోమనౌక(ఘోస్ట్ రైడర్ ఇన్ ద స్కై)ను అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన ఫైర్‌ఫ్లై ఏరోస్పేస్ సంస్థ రూపొందించింది. ఇది అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా)కు సంబంధించి 10 ప్రయోగాలను నిర్వహిస్తుంది.
- చందమామ ధూళిని సేకరించడానికి వాక్యూమ్‌ను ప్రయోగించడం, ఉపరితలం కింద ఉష్ణోగ్రతలను కొలవడానికి జాబిల్లిపై డ్రిల్లింగ్ చేయడం, వ్యోమగాముల స్పేస్‌సూట్స్‌ను, పరికరాలకు అంటుకునే హానికరమైన ధూళిని తొలగించే మరో పరికరాన్ని పరీక్షించడం తదితరాలు ఇందులో ఉన్నాయి.
- పొడవు 2 మీటర్లు. చంద్రుడిపై ఉత్తర భాగాన 'మారే క్రిసియం (సీ ఆఫ్ క్రైసిస్)' ప్రాంతంలో మార్చిలో దిగనుంది.

**హకుటో-ఆర్ 2 ల్యాండర్**

- దీన్ని జపాన్‌కు చెందిన ఐస్పేస్ సంస్థ రూపొందించింది.
- బ్లూ ఘోస్ట్‌తో పోలిస్తే ఇది కొంచెం పెద్దది. ఇది మే చివర్లో లేదా జూన్ మొదట్లో చంద్రుడి ఉత్తరాన మరింత దూరంగా ఉన్న 'మారే ఫ్రిగోరిస్ (సీ ఆఫ్ కోల్డ్)' అనే ప్రాంతంలో దిగనుంది.
- భవిష్యత్‌లో అక్కడికి వెళ్లే వ్యోమగాముల కోసం ఆహారోత్పత్తి చేయడానికి ఉన్న అవకాశాలు, నీటి వనరుల అన్వేషణ తదితరాలపై ఇది పరిశోధన చేస్తుంది.
- ఇప్పటివరకు చంద్రుడిపై రష్యా, అమెరికా, చైనా, జపాన్, ఇండియా మాత్రమే ల్యాండర్లను విజయవంతంగా దింపగలిగాయి. ప్రైవేట్ కంపెనీల విషయానికి వస్తే ఇప్పటికే నాసాతో కాంట్రాక్టులో భాగంగా హూస్టన్‌కు చెందిన 'ఇంటూషివ్ మెషీన్స్' కంపెనీ గత ఏడాదిలో చంద్రుడి దక్షిణ ధ్రువంపై ఓ ల్యాండర్‌ను విజయవంతంగా దింపి చరిత్ర సృష్టించింది. ఫిబ్రవరి నెల చివర్లో రెండో ప్రయోగానికి కూడా సిద్ధమవుతుంది.

## రాష్ట్రీయ కర్మయోగి లార్జ్-స్కేల్ జన్ సేవా ప్రోగ్రాం

- కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ (CBC) రాష్ట్రీయ కర్మయోగి లార్జ్-స్కేల్ జన్ సేవా కార్యక్రమం ఫేజ్-1 కోసం మాస్టర్ ట్రైనర్ల శిక్షణ కార్యక్రమాన్ని జనవరి 6 నుంచి 18 వరకు న్యూఢిల్లీలో నిర్వహించింది.
- రాష్ట్రీయ కర్మయోగి లార్జ్-స్కేల్ జన్ సేవా ప్రోగ్రాం సేవా భవ-నిస్వార్థ సేవా స్ఫూర్తిని పెంపొందించడానికి, పాలనలో పౌర-కేంద్రీకృత విధానాన్ని ప్రోత్సహించడానికి, ప్రేరేపిత, నైపుణ్యం, జవాబుదారీ శ్రామికశక్తిని తయారుచేసేందుకు రూపొందించబడింది.
- 80 మంత్రిత్వ శాఖలు, డిపార్ట్‌మెంట్‌ల నుంచి 219 మంది మాస్టర్ ట్రైనర్లు ఎనిమిది ఇంటరాక్టివ్ ట్రైనింగ్ బ్యాచ్‌ల్లో పాల్గొని శిక్షణ పొందారు. ఈ మాస్టర్ ట్రైనర్లు ఇప్పుడు డైరెక్టర్లు, డిప్యూటీ సెక్రటరీలు, అండర్ సెక్రటరీలు, సెక్షన్ ఆఫీసర్లు, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు, మల్టీ టాస్కింగ్ స్టాఫ్‌లతో సహా వారి సహోద్యోగులకు వారి సంబంధిత కార్యాలయాల్లో శిక్షణ ఇస్తారు.

## నేషనల్ రెడ్ రన్ 2.0




- నేషనల్ రెడ్ రన్ 2.0ను జనవరి 18న మిరామర్, పనాజీలో గోవా స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (GSACS) సహకారంతో నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (NACO) నిర్వహించింది.
- క్రీడలు, స్థానిక ప్రజల భాగస్వామ్యం ద్వారా HIV/AIDS నివారణపై అవగాహన కల్పించడమే నేషనల్ రెడ్ రన్ 2.0 లక్ష్యం.
- నేషనల్ రెడ్ రన్ మొదటి ఎడిషన్ 2023లో గోవాలో జరిగింది.
- HIV/AIDS నివారణపై కమ్యూనిటీ ఔట్రీచ్‌ను ప్రోత్సహించడానికి, యువకులకు HIV (హ్యూమన్ ఇమ్యూనో డెఫిషియన్సీ వైరస్), STI (సెక్సువల్లీ ట్రాన్స్‌మిటెడ్ ఇన్ఫెక్షన్స్), మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి అవగాహనను కల్పించేందుకు దేశవ్యాప్తంగా స్థాపించిన 13,000 రెడ్ రిబ్బన్ క్లబ్‌లు (RRC)కీలక పాత్రను పోషిస్తున్నాయి.
- రెడ్ రన్ అనేది HIV/AIDS నివారణలో యువత ప్రమేయాన్ని ప్రోత్సహించడానికి, ఈ మహమ్మారి గురించి సమాజంలో ఉన్న అపోహలను తొలగించడానికి రూపొందించిన ఒక చొరవ.

## మల్టీ-నేషనల్ ఎక్సర్‌సైజ్ లా పెరౌస్



- దేశీయంగా రూపొందించిన గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్ INS ముంబై ఇండోనేషియాలోని జకార్తాలో జనవరి 16 నుంచి 24 వరకు రెండు దశల్లో మల్టీ-నేషనల్ ఎక్సర్‌సైజ్ లా పెరౌస్ నాలుగో ఎడిషన్‌ను నిర్వహించారు.
- ఈ ఎడిషన్‌లో రాయల్ ఆస్ట్రేలియన్ నేవీ, ఫ్రెంచ్ నేవీ, రాయల్ నేవీ, యునైటెడ్ స్టేట్స్ నేవీ, ఇండోనేషియా నేవీ, రాయల్ మలేషియన్ నేవీ, రిపబ్లిక్ ఆఫ్ సింగపూర్ నేవీ, రాయల్ కెనడియన్ నేవీలు పాల్గొని తమ నావికాదళాల సామర్థ్యాలను పరీక్షించనున్నాయి.
- లక్ష్యం: భాగస్వామ్య దేశాల మధ్య పరస్పర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, సముద్రరంగంలో భద్రత, సముద్ర నిఘా, సముద్ర నిషేధ కార్యకలాపాలు పెంపొందించడం.భారతదేశ విజన్ సాగర్ (సెక్యూరిటీ అండ్ గ్రోత్ ఫర్ ఆల్ ఇన్ ద రీజియన్)కి ఈ మల్టీ-నేషనల్ ఎక్సర్‌సైజ్ లా పెరౌస్ కీలక పాత్ర వహించనుంది.
- భారతదేశం 2021 (రెండో ఎడిషన్) నుంచి ఈ విన్యాసాల్లో పాల్గొంటుంది. ఈ విన్యాసాలు ప్రతి రెండేళ్లలకు ఒకసారి జరుగుతాయి.




## ఇంటర్నెట్ గవర్నెన్స్ ఇంటర్న్‌షిప్, కెపాసిటీ బిల్డింగ్

**కరెంట్ అఫైర్స్**

- భారతీయ పౌరుల్లో ఇంటర్నెట్ గవర్నెన్స్ (IG)పై అవగాహన కల్పించేందుకు, నైపుణ్య సామర్థ్యాలను పెంపొందించాలన్న లక్ష్యంతో నేషనల్ ఇంటర్నెట్ ఎక్స్‌చేంజ్ ఆఫ్ ఇండియా (NIXI) ఇంటర్నెట్ గవర్నెన్స్ ఇంటర్న్‌షిప్, కెపాసిటీ బిల్డింగ్ స్కీమ్‌ను ప్రారంభించింది.
- ప్రతి ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌కి ఇంటర్నెట్ కార్పొరేషన్ ఫర్ అసైన్డ్ నేమ్స్ అండ్ నంబర్స్ (ICANN) APNIC, (ఆసియా పసిఫిక్ నెట్‌వర్క్ ఇన్ఫర్మేషన్ సెంటర్) లేదా APTLD (ఆసియా పసిఫిక్ టాప్ లెవల్ డొమైన్ అసోసియేషన్) వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి ఆయా సబ్జెక్టుల్లో నిపుణులు, స్పెషల్ గ్రూప్ నుంచి సభ్యులు, ఉన్నత ర్యాంక్ పొందిన రిటైర్డ్ ప్రభుత్వ అధికారులు, గుర్తింపు పొందిన సంస్థలు/విశ్వవిద్యాలయాల నుంచి అధ్యాపక సలహాదారులు మార్గదర్శకత్వం వహిస్తారు.
- ఈ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం కింద నెలకు 20,000/- స్టైఫండ్ ఇస్తారు
- లక్ష్యం : (ICANN), (ISOC), ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ వంటి ఐ-స్టార్ సంస్థల భాగస్వామ్యంతో ప్రజలకు గ్లోబల్ ఇంటర్నెట్ గవర్నెన్స్ ప్రక్రియల్లో అవగాహన కల్పించడం, ఈ ప్రోగ్రాం కింద నేటి ఆధునిక సాంకేతిక యుగంలో ఇంటర్నెట్‌ను ఎలా వినియోగించాలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం.
- నిక్సీని 2003, జూన్ 19న స్థాపించారు. ఇది ఇంటర్నెట్ ఎకోసిస్టమ్‌ను నిర్వహించేందుకు, ఉపయోగించేందుకు వీలుగా వివిధ మౌలికసదుపాయాలు కల్పించడం ద్వారా దేశంలో ఇంటర్నెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తుంది.
- దేశంలో బ్రాడ్‌బ్యాండ్, ఇంటర్నెట్ సేవల నాణ్యతను నిరంతరం మెరుగుపరుస్తూ ఉంటుంది.
- NIXI కార్యకలాపాలు : ఇంటర్నెట్ ఎక్స్‌ఛేంజ్ పాయింట్లను నిర్మించేందుకు ఇంటర్నెట్ ఎక్స్‌ఛేంజ్ పాయింట్లను (IXPs) , .in డొమైన్ డిజిటల్ గుర్తింపును నిర్మించడానికి IN రిజిస్ట్రీను, IPv4, IPv6 అడ్రస్సుల కోసం నిర్వహిస్తుంది.
- NIXI ఛైర్మన్: ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సెక్రటరీ

## స్వాతంత్ర్యం తర్వాత తొలిసారి రైలు సౌకర్యం

- దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల తర్వాత జార్ఖండ్‌లోని ఖుంటి, సిమ్డేగా, గుమ్లా, చత్రా జిల్లాలను అనుసంధానిస్తూ రైలు సౌకర్యం అందుబాటులోకి రానుందని రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించింది.
- దీనికి సంబంధించి వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రైల్వే బోర్డుకు పంపింది.
- రాంచీ డివిజన్ పరిధిలోకి వచ్చే ఈ రైల్వే ప్రాజెక్ట్ సర్వేను జార్ఖండ్ రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పూర్తి చేసింది.
- ప్రస్తుతం ఉన్న రాంచీ-లోహర్దగా రైలు మార్గంతో గుమ్లా, ఖుంటి, సిమ్డేగా జిల్లాలను, రాంచీ-హజారీబాగ్ రైలు మార్గంలో చత్రా జిల్లాను అనుసంధానిస్తారు. లోహర్దగా నుంచి గుమ్లా వరకు 55 కిలోమీటర్లు, గుమ్లా నుంచి సిమ్డేగా వరకు 43 కిలోమీటర్లు, హతియా నుంచి ఖుంటి వరకు 20 కిలోమీటర్లు, హజారీబాగ్ నుంచి చత్రా వరకు 42 కిలోమీటర్ల మేర రైలు మార్గాన్ని నిర్మిస్తారు.

## మహాకుంభ్‌లో జాతీయ స్థాయి ఖాదీ ఉత్పత్తుల ప్రదర్శన

- సూక్ష్మ, చిన్న & మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (KVIC) మహాకుంభ్ 2025లో జాతీయ స్థాయి ఖాదీ ఉత్పత్తుల ప్రదర్శనను ప్రారంభించింది.
- ఈ ప్రదర్శనలో 98 ఖాదీ ఉత్పత్తుల స్టాళ్లు, 54 గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తుల స్టాళ్లను ఏర్పాటు చేశారు.
- 'ఖాదీ ఫర్ నేషన్, ఖాదీ ఫర్ ఫ్యాషన్, ఖాదీ ఫర్ ట్రాన్స్‌ఫర్మేషన్' 'వోకల్ ఫర్ లోకల్' నినాదాల లక్ష్యంతో ఈ ప్రదర్శన జరగనుంది.

**ఖాదీ, గ్రామ పరిశ్రమల్లో 10 సంవత్సరాల ప్రగతి**

- ఉత్పత్తిలో వృద్ధి: ఖాదీ, గ్రామ పరిశ్రమల ఉత్పత్తి రూ. 26,000 కోట్ల నుంచి రూ. లక్ష కోట్లకు పెరిగింది.
- అమ్మకాల పెరుగుదల : ఖాదీ, గ్రామ పరిశ్రమల ఉత్పత్తుల విక్రయాలు రూ. 31,000 కోట్ల నుంచి రూ. 1.55 లక్షల కోట్లకు పెరిగింది.
- ఉపాధి కల్పన: ఉపాధి అవకాశాలు 43.65% పెరిగాయి, 1.87 కోట్ల మందికి ప్రయోజనం చేకూరింది. గత ఆర్థిక సంవత్సరంలో 10.17 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టించబడ్డాయి.
- హస్తకళాకారుల సంపాదనలో పెరుగుదల: ఖాదీ కళాకారుల ఆదాయాలు 213% పెరిగాయి, ప్రతి 'లచ్చ' (థ్రెడ్ బండిల్)ధర రూ. 4 నుంచి రూ. 12.50 రూపాయిలు పెరిగాయి.
- భారతదేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో 'ఖాదీ విప్లవం' గణనీయమైన పాత్ర పోషిస్తుంది.



మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్



## విద్య, ఉద్యోగ సమాచారం

### ఐఐసీటీలో...

**హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 30
- **పోస్టులు:** జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్
- **విభాగాలు:** జనరల్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్, ఎస్ అండ్ పీ
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 3
- **వెబ్‌సైట్:** https://www.iict.res.in

### నైపర్‌లో ఫ్యాకల్టీలు..

**హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 23
- **పోస్టులు:** ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- **విభాగాలు:** ఫార్మాస్యూటిక్స్, నేచురల్ ప్రొడక్ట్స్, మెడికల్ డివైసెస్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 23
- **వెబ్‌సైట్:** http://www.niperhyd.ac.in

### డీఆర్‌డీవోలో...

**డిఫెన్స్ రీసెర్చ్ & డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో) పరిధిలోని నేవల్ సైన్స్ అండ్ టెక్నాలాజికల్ ల్యాబ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 7
- **పోస్టులు:** జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్)
- **విభాగాలు:** మెకానికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్, నేవల్ ఆర్కిటెక్చర్, ఏరోస్పేస్, కంప్యూటర్ సైన్స్
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీలు:** ఫిబ్రవరి 19, 20
- **వెబ్‌సైట్:** https://www.drdo.gov.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- గ్రూప్స్ : కరెంట్ అఫైర్స్, జనరల్ స్టడీస్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

---

**గ్రూప్స్ ప్రత్యేకం**

**జనరల్ స్టడీస్**

# ప్రతి గ్రామంలో గ్రంథాలయం ఉన్న మొదటి జిల్లా ఏది?




1. అవినీతి అధికారులపై రుజువుతో నివేదించడానికి 14400 యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
   1) ఉత్తరప్రదేశ్ 2) మహారాష్ట్ర
   3) జార్ఖండ్ 4) ఏపీ
2. 'నాన్ ముధల్వన్' కింద విద్యార్థుల కోసం 'నాలయ తిర్' నైపుణ్యం కార్యక్రమాన్ని ఏ రాష్ట్రం ప్రారంభించింది?
   1) కేరళ 2) గుజరాత్
   3) రాజస్థాన్ 4) తమిళనాడు
3. 'చైనీస్ స్పైస్: ఫ్రమ్ ఛైర్మన్ మావో టు జీ జిన్‌పింగ్' పుస్తక రచయిత పేరు?
   1) నటాషా లెహ్రర్ 2) మార్టిన్ హార్న్
   3) అరుంధతీ భట్టాచార్య
   4) రోజర్ ఫాలిగాట్
4. ఒడిశాలోని ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి అణ్వాయుధ సామర్థ్యం గల అగ్ని-4 బాలిస్టిక్ క్షిపణిని భారత్ విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి పరిధి ఎంత?
   1) 4,000 కి.మీ 2) 5,000 కి.మీ
   3) 7,000 కి.మీ 4) 8,000 కి.మీ
5. మంగోలియాలో 'కాన్‌క్వెస్ట్ 2022' వ్యాయామంలో ఏ సాయుధ దళం పాల్గొన్నది?
   1) ఇండియన్ నేవీ
   2) ఇండియన్ ఎయిర్‌ఫోర్స్
   3) ఇండియన్ ఆర్మీ
   4) ఇండియన్ కోస్ట్‌గార్డ్
6. ప్రపంచ మహాసముద్రాల దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఏ రోజున జరుపుకొంటారు?
   1) జూన్ 4 2) జూన్ 5
   3) జూన్ 6 4) జూన్ 8
7. 'అమిత్ షా & ది మార్చ్ ఆఫ్ బీజేపీ' పుస్తకాన్ని ఎవరు రాశారు?
   1) డా. అనిర్బన్ గంగూలీ
   2) శివానంద ద్వివేది
   3) సుమిత్ కుమార్ 4) 1, 2
8. స్విట్జర్లాండ్‌లోని లౌసానేలో జరిగిన తొలి FIH హాకీ 5s చాంపియన్‌షిప్‌లో భారత్ ఎవరిని ఓడించి టైటిల్ అందుకుంది?
   1) బెల్జియం 2) ఆస్ట్రేలియా
   3) కెనడా 4) పోలాండ్
9. ప్రపంచ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారతదేశ వృద్ధి అంచనాను ఎంత శాతానికి తగ్గించింది?
   1) 7.5 శాతం 2) 6.5 శాతం
   3) 5.5 శాతం 4) 8.5 శాతం
10. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం, పర్యాటక రంగం మధ్య సహకారంతో ఏ రాష్ట్రం 'బీచ్ విజిల్ యాప్'ను ప్రారంభించింది?
    1) తమిళనాడు 2) గోవా
    3) ఏపీ 4) కేరళ
11. స్టాక్ హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ట్రెండ్స్ ఇన్ వరల్డ్ మిలిటరీ ఎక్స్‌పెండిచర్ 2021 పేరుతో విడుదల చేసిన నివేదిక ప్రకారం అత్యధిక సైనిక వ్యయం విషయంలో భారత్ ఎన్నో స్థానంలో ఉంది?
    1) 1 2) 2 3) 3 4) 4
12. 'దృశ్య లోపం' ఉన్నవారికి అనుకూలమైన ప్రత్యేక నాణేల శ్రేణిని ఎవరు ప్రారంభించారు?
    1) అమిత్ షా 2) నరేంద్ర మోదీ
    3) రాజ్‌నాథ్ సింగ్
    4) నిర్మలా సీతారామన్
13. ప్రపంచ మహాసముద్రాల దినోత్సవం 2022 థీమ్ ఏమిటి?
    1) మహాసముద్రం
    2) మహాసముద్రం జీవితం, జీవనోపాధి
    3) పునరుజ్జీవనం సముద్రం కోసం సామూహిక చర్య
    4) మన మహాసముద్రాన్ని శుభ్రపరచండి
14. శీతల్ సస్తి హిందూ పండుగను ఏ రాష్ట్రంలో జరుపుకొంటారు?
    1) ఒడిశా 2) రాజస్థాన్
    3) ఉత్తరప్రదేశ్ 4) ఉత్తరాఖండ్
15. మారుతీ సుజుకి ఆసియాలో అతిపెద్ద 20 కార్‌పోర్ట్ రంగం సోలార్ ప్లాంట్‌ను ఎక్కడ ఏర్పాటు చేసింది?
    1) పంజాబ్ 2) హర్యానా
    3) రాజస్థాన్ 4) మహారాష్ట్ర
16. ప్రపంచ అక్రెడిటేషన్ డే ను ఏటా ఏ రోజున జరుపుకొంటారు?
    1) జూన్ 4 2) జూన్ 5
    3) జూన్ 7 4) జూన్ 9
17. డిజిటల్ మాధ్యమాల ద్వారా చిన్న వ్యాపారాలకు మద్దతు ఇవ్వడానికి ఎస్ఎంబీ సాథీ ఉత్సవ్ చొరవ ప్లాట్‌ఫాంను ప్రారంభించింది?
    1) వాట్సాప్ 2) ఇన్‌స్టాగ్రామ్
    3) ఫేస్‌బుక్ 4) స్నాప్‌డీల్
18. గిరిజన పరిశోధనా సంస్థను కేంద్ర మంత్రి అమిత్ షా ఏ రాష్ట్రం/యూటీలో ప్రారంభించారు?
    1) హర్యానా 2) ఉత్తరప్రదేశ్
    3) చండీగఢ్ 4) ఢిల్లీ
19. ఐసీటీలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం 2022ను ఏ రోజున జరుపుకొన్నారు?
    1) ఏప్రిల్ 25 2) ఏప్రిల్ 26
    3) ఏప్రిల్ 27 4) ఏప్రిల్ 28
20. గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్‌లో డెన్మార్క్ అగ్రస్థానంలో ఉండగా భారత్ స్థానం ఎంత?
    1) 160 2) 150
    3) 180 4) 177
21. ప్రపంచ ఆరోగ్య భద్రతా దినోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ప్రకటించిన 4వ ఆహార భద్రత సూచిక అవార్డుల్లో ఏ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది?
    1) మహారాష్ట్ర 2) గుజరాత్
    3) గోవా 4) తమిళనాడు
22. హాంబర్గ్‌లో కఠినమైన 'ఐరన్ మ్యాన్ ట్రయథ్లాన్' పూర్తి చేసిన రైల్వే అధికారి ఎవరు?
    1) శ్రేయాస్ జి. హోసూర్
    2) డాక్టర్ దేవికా పాటిల్
    3) హిరోము ఇనాడ
    4) డేవ్ స్కాట్
23. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌కు చెందిన ఏ భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ అంతర్జాతీయంగా అన్ని రకాల ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించింది?
    1) దీప్తి శర్మ 2) పూనమ్ కౌర్
    3) ఝులన్ గోస్వామి
    4) మిథాలీ రాజ్
24. 'బిజినెస్ ఆఫ్ స్పోర్ట్స్ ది విన్నింగ్ ఫార్ములా ఫర్ సక్సెస్' పుస్తక రచయిత పేరు?
    1) నిపిన్ కుమార్ 2) దీపక్ రావత్
    3) రోష్టి శర్మ 4) వినిత్ కర్నిక్
25. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో ఆపరేషన్ & డెవలప్‌మెంట్ 2022-23 ఆర్థిక సంవత్సరానికి దేశ జీడీపీ వృద్ధిని ఎంత శాతంగా అంచనా వేసింది?
    1) 4.9 శాతం 2) 5.9 శాతం
    3) 6.9 శాతం 4) 7.9 శాతం
26. సోషల్ మీడియా సైట్ ఇన్‌స్టాగ్రామ్‌లో భారతీయుల్లో 200 మిలియన్ల మంది ఫాలోవర్ల మార్క్‌ను దాటిన వ్యక్తి ఎవరు?
    1) ఎంఎస్ ధోని 2) విరాట్ కోహ్లీ
    3) షారుక్ ఖాన్
    4) అమితాబ్ బచ్చన్
27. 2022 ప్రపంచ అక్రెడిటేషన్ డే థీమ్ ఏమిటి?
    1) అక్రెడిటేషన్ సస్టయినబుల్ డెవలప్‌మెంట్ అమలుకు మద్దతు ఇవ్వడం
    2) అక్రెడిటేషన్ ఆర్థిక వృద్ధి, పర్యావరణంలో స్థిరత్వం
    3) అక్రెడిటేషన్ ఆహార భద్రతను ఎలా మెరుగుపరుస్తుంది
    4) సరఫరా గొలుసులకు అదనపు విలువను ఎలా అందిస్తుంది
28. మహిళా ఛేంజ్ మేకర్ల పాత్రను హైలెట్ చేసే చిన్న వీడియోలను అభివృద్ధి చేయడం కోసం ఏది ఐ&బి మినిస్ట్రీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది?
    1) సోనీలివ్ 2) డిస్నీ హాట్‌స్టార్
    3) నెట్‌ఫ్లిక్స్
    4) అమెజాన్ ప్రైమ్ వీడియో
29. ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ డే 2022 థీమ్ ఏమిటి?
    1) డైరీ నెట్ జీరో 2) సైలెంట్ కిల్లర్
    3) ఓన్లీ వన్ ఎర్త్
    4) టుగెదర్ వియ్ ఆర్ స్ట్రాంగ్
30. బ్రెయిన్ ట్యూమర్ల గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో ఏటా ఏ రోజున ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ డే ను జరుపుకొంటారు?
    1) జూన్ 6 2) జూన్ 7
    3) జూన్ 8 4) జూన్ 9
31. బైకో పండుగను ఏ రాష్ట్రంలో జరుపుకొంటారు?
    1) త్రిపుర 2) అసోం
    3) మణిపూర్ 4) నాగాలాండ్
32. క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2023లో ఏ భారతీయ సంస్థ ప్రపంచంలోనే ఉత్తమ పరిశోధనా విశ్వవిద్యాలయంగా ర్యాంక్‌ను పొందింది?
    1) ఐఐఎస్‌సీ, బెంగళూరు
    2) ఐఐటీ బాంబే 3) ఐఐటీ న్యూఢిల్లీ
    4) ఐఐటీ మద్రాస్
33. క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2023లో ఏ యూనివర్సిటీ ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంది?
    1) స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం
    2) నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్
    3) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ
    4) హార్వర్డ్ విశ్వవిద్యాలయం
34. సెబీ మ్యూచువల్ ఫండ్స్‌పై పునర్వ్యవస్థీకరించిన సలహా కమిటీకి ఛైర్మన్‌గా ఎవరిని నియమించింది?
    1) వినయ్ టోన్సే
    2) సునీల్ గులాటి
    3) ధర్మిష్ట నరేంద్ర ప్రసాద్ రావల్
    4) ఉషా థోరట్
35. అంతర్జాతీయ ద్రవ్య నిధి ఆసియా, పసిఫిక్ విభాగం డైరెక్టర్‌గా ఎవరు నియమితులయ్యారు?
    1) రాజేషన్ గేరా 2) స్వాతి ధింగ్రా
    3) కృష్ణ శ్రీనివాసన్
    4) నటరాజన్ సుందర్
36. పారా షూటింగ్ ప్రపంచ కప్‌లో మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్‌లో బంగారు పతకాన్ని గెలుచుకోవడం ద్వారా 2024 పారిస్ పారా ఒలింపిక్స్‌లో స్థానం సంపాదించాడు.
    1) ఆంచల్ ఠాకూర్
    2) అనామత్ సింగ్
    3) జాహ్నవి దంగేటి
    4) అవని లేఖరా
37. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76వ వార్షికోత్సవాన్ని జరుపుకొంటున్న ది సీజన్ ఆఫ్ కల్చర్ అంబాసిడర్‌గా ఎవరు నియమితులయ్యారు?
    1) ఏఆర్ రెహమాన్
    2) చంద్రికా టాండన్
    3) జుబిన్ మెహతా
    4) ఉస్తాద్ జాకీర్ హుస్సేన్
38. దేశంలో ప్రతి గ్రామంలో గ్రంథాలయం కలిగిన మొదటి జిల్లా ఏది?
    1) రియాసి జిల్లా (జమ్ముకశ్మీర్)
    2) జమ్తారా జిల్లా (జార్ఖండ్)
    3) ఉఖ్రుల్ జిల్లా (మణిపూర్)
    4) ఎర్నాకుళం జిల్లా (కేరళ)
39. నాసా DAVINCI అనే మిషన్‌ను ప్రారంభించింది. వీనస్‌పై ఇది ఏ సంవత్సరంలో దాని కఠినమైన వాతావరణాన్ని అన్వేషిస్తుంది?
    1) 2025 2) 2026
    3) 2027 4) 2029
40. 'లోకతంత్ర్ కే స్వర్', ది రిపబ్లికన్ ఎథిక్ ఎవరి ఎంపిక చేసిన ప్రసంగాలను కలిగి ఉంది?
    1) నరేంద్ర మోదీ
    2) రామ్‌నాథ్ కోవింద్
    3) మన్మోహన్ సింగ్
    4) ఏబీ వాజ్‌పేయి
41. యూరోపియన్ పార్లమెంట్ సభ్యులు పెట్రోల్, డీజిల్ కార్ల అమ్మకాన్ని ఏ సంవత్సరం నాటికి నిషేధించాలని ఓటు వేశారు?
    1) 2035 2) 2034
    3) 2033 4) 2032
42. పని వద్ద భద్రత, ఆరోగ్యం కోసం వార్షిక ప్రపంచ దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా ఏ రోజున జరుపుకొంటారు?
    1) ఏప్రిల్ 28 2) ఏప్రిల్ 27
    3) ఏప్రిల్ 26 4) ఏప్రిల్ 25
43. 2021-22 కోసం ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్లపై ఎంత శాతం వడ్డీ రేటును ప్రభుత్వం ఆమోదించింది?
    1) 8.1 శాతం 2) 8.2 శాతం
    3) 8.3 శాతం 4) 8.4 శాతం
44. ఏ రాష్ట్రంలోని కరౌలి జిల్లాలో గర్భిణీల కోసం ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ అభియాన్ 'ఆంచల్'ను ప్రారంభించారు?
    1) పంజాబ్ 2) హర్యానా
    3) రాజస్థాన్ 4) గుజరాత్
45. చట్ట విరుద్ధమైన, నివేదించబడని, క్రమబద్ధీకరించబడని ఫిషింగ్‌కు వ్యతిరేకంగా ఏటా అంతర్జాతీయ దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తున్నారు?
    1) జూన్ 1 2) జూన్ 2
    3) జూన్ 3 4) జూన్ 5
46. 2022 ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఎవరు కైవసం చేసుకున్నారు?
    1) జెస్సికా పెగులా
    2) క్రిస్టినా మ్లాడెనోవిక్
    3) కరోలిన్ గార్సియా
    4) ఇగా స్వియాటెక్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 4 | 3. 4 | 4. 1 |
| 5. 3 | 6. 4 | 7. 4 | 8. 4 |
| 9. 1 | 10. 2 | 11. 3 | 12. 2 |
| 13. 3 | 14. 1 | 15. 2 | 16. 4 |
| 17. 1 | 18. 4 | 19. 4 | 20. 3 |
| 21. 4 | 22. 1 | 23. 4 | 24. 4 |
| 25. 3 | 26. 2 | 27. 2 | 28. 3 |
| 29. 4 | 30. 3 | 31. 2 | 32. 1 |
| 33. 3 | 34. 4 | 35. 3 | 36. 4 |
| 37. 1 | 38. 2 | 39. 4 | 40. 2 |
| 41. 1 | 42.1 | 43.1 | 44.3 |
| 45.5 | 46.4 | | |

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్